www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
24 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం



## గంజాయితో పట్టుబడ్డ యువకుడు అరెస్టు

**భీమదేవరపల్లి ఆగస్టు23 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో గంజాయితో మాట్ల దిలీప్ అనే యువకుడు పట్టుబడగా ములుకనూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. ఎల్కతుర్తి సిఐ పి.రమేష్ తెలిపిన వివరాల మేరకు ములుక నూరు ఎస్ఐ సాయిబాబు, సిబ్బంది టాస్కోఫోర్స్ పోలీసులు కొత్తపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒకవ్యక్తి అనుమానంగా కనిపించాడు. పట్టుకున్న వ్యక్తి వద్ద 250 గ్రాముల గంజాయి దొరికింది. అతన్ని విచారించగా తనది హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెగడపల్లి గ్రామమని చెప్పినట్లు తెలిపారు. నాగపూర్కు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల వద్ద 2022 సంవత్సరం నుండి తెచ్చుకొని తాగుతు న్నట్లు చెప్పాడు. డబ్బు అవసరం ఉన్నప్పుడు నాగపూర్ నుండి తెచ్చిన గంజాయి కొంత అమ్ముతున్నాడు. ఈ క్రమంలో కొత్తపల్లి శివారులో గంజాయి విక్రయించేందుకు రాగా పోలీసులకు పట్టుబడ్డాడు. పట్టుకున్న వ్యక్తిని కోర్టు ముందు హజరుపరిచినట్లు సిఐ తెలిపారు. గంజాయి విక్రేతను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన ము లుకనూరు ఎస్ఐ సాయిబాబు, హెడ్ కానిస్టేబుళు నాగేశ్వర రావు, కానిస్టేబుల్ తిరుపతి, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, శివరాజు, రాజు, సదానందంలను అభినందించారు.




# పేదోళ్ల పైసలపైనే..
# కక్కుర్తా...?

### కమీషన్ ఉంటేనే అసలు కథ
### ఐకెపి నిత్యం చేతివాటమే
### నినాదం కథనాలపై తర్జన బర్జన

-మిగతా 2లో

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**పట్టణ సీఐ వరగంటి రవి**

**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవా రం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సిఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ కోరపల్లి గ్రామంలో తనిఖీలు చేయగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఇల్లందుల చంద్రమౌళి అనే వ్యక్తి ఇంట్లో 24 వేల రూపాయల మద్యాన్ని పట్టుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.



## డాక్టర్ రాఘవులు సతీమణి మర్ద మృతి

**- పరామర్శించిన మాజీ ఎంపీ రావుల**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రంలో సుదీర్ఘకాలం దాదాపు 30 సంవత్సరాల నుంచి సీనియర్ వైద్యులు డాక్టర్ గడుసు రాఘవులు సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. డాక్టర్ గడసు రాఘవులు తో మాట్లాడి మనోధైర్యం చెప్పారు, వారితో పాటు నాయకులు తిరుమల్, సయ్యద్ ముదసర్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చెన్నప్ప రావు పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గడుసు రాఘవులు వైద్య వృత్తిలో అలుపెరుగని సేవలందించి ఎంతో అనుభవం కలిగిన డాక్టర్గా ఈ ప్రాంతంలోనే కాక నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా ఆయన వైద్య సేవలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అతి తక్కువ ఫీజులతో వైద్యం అందించి పేరు పొందడం గర్వకారణం ఆయన సతీమణి మృతి పట్ల పలువురు రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.





## ఫెమినా మిస్ ఇండియాగా భవ్యారెడ్డి

**అల్వాల్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**
అల్వాల్‌కు చెందిన భవ్యారెడ్డి ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ చేసి ఎన్నికయ్యారు. ఫ్యాషన్ మోడల్గా జీవితాన్ని ఆరంభించిన ఆమె వైవిధ్యరాణిస్తున్నారు. భరతనాట్యం పట్ల అమితమైన మక్కువ ఉన్న ఆమె పలు తెలుగు టీవీ ఛానళ్లలో ప్రదర్శనిచ్చి ఆకట్టుకుంది. ప్రపంచ తెలుగు ఐటీ కౌన్సిల్ కార్యక్రమంలో మంత్ర ము.సోల్లో నృత్య ప్రదర్శన ఇచ్చారు. ప్రముఖ బ్రాండ్లైన కరారీ జ్యూవెల్లర్స్, కళా మందిర్ తదితర బ్రాండ్ల ప్రమోషన్కు మోడల్గా పని చేశారు. అంతేగాకుండా మానసిక ఆరోగ్య క్లబ్లచేసి, ఎంతో మందిని మానసిక ఆరోగ్య పరిస్థితులను బయటకు తీసుకువచ్చారు. అందంతో పాటు నృత్యం, సామాజిక సేవ తదితర అంశాల్లో భవ్యారెడ్డి ప్రతిభను గుర్తించి, ఫెమినా ఇండియా ఆంధ్రప్రదేశ్ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా భవ్యారెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఫెమినా మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఎంపిక కావడంతో చాలా సంతోషంగా ఉంద - భవిష్యత్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించి, సామాజిక సేవలో పాలుపంచుకోవాలన్నది తన ఆశయమని అన్నారు.



## ఎస్బిఐ మేనేజర్‌పై కేసు నమోదు




**నూతనకల్ ఆగస్టు 23 నినాదం న్యూస్**
మండల కేంద్రంలోని తాళ్ళసింగారం ఎస్బిఐ బ్రాంచ్ లో ఘరానా మోసం బయటపడింది బ్యాంకు మేనేజర్ సంగీ హరి ప్రసాద్ భారీ మోసానికి పాల్పడ్డాడు.లక్ష కాదు రెండు లక్షలు కాదు ఏకంగా రూ.2.05.35.350 కోట్లు కాజేశాడు. ఖాతాదారులకు తెలియకుండా వారి డాక్యుమెంట్లు తీసుకొని ఫోర్జరీ సంతకాలతో మేనేజర్ అవకతవ కలకు పాల్పడ్డాడు. పరారిలో ఉన్న బ్యాంకు మేనేజర్ గాలింపు చర్యలు చేపట్టి నిందితిడిగా బ్యాంకు మేనేజర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. సూర్యాపేట ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సీఐ శ్రీను నాయక్ దర్యాప్తు చేపట్టారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనాలి

-సుందర సత్సంగ ట్రస్టు సభ్యులు



కరీంనగర్, ఆగస్టు 23(నినాదం న్యూస్ )
ఈ నెల 26వ తారీకు సోమవారం కరీంనగర్ సుందర సత్సంగ ట్రస్టు ఆధ్వర్యంలో సాయినగర్‌లోని మురళీకృష్ణ ఆలయం లో నిర్వహించనున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భక్తులందరూ పాల్గొని శ్రీ కృష్ణ భగవానుని కృపకు పాత్రులు కావాలని ఆ సంస్థ సభ్యులు కోరారు. శుక్రవారం ప్రెస్ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. శ్రీ మురళీకృష్ణ ఆలయం అధ్యక్షులు బొద్ద కృష్ణ మాట్లాడుతూ ఉదయం 8:30 గం.లకు గోపూజతో మొదలై, 9:00 గం లకు వెల. పంచామృత అభిషేకము, పూజ అనంతరం ప్రసాద వితరణ, సాయంత్రం 5:00 గంటలకు పిల్లల వేషధారణ, ప్రధాన వీధుల గుండా భజనలతో శోభాయాత్ర, ఉట్టి కొట్టే కార్యక్రమంతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొంటా రని భక్తులందరు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ కృష్ణ భగవానుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ పత్రికా సమావేశంలో అధ్యక్షులు బొద్ద కృష్ణ,సురేందర్ రావు, వసంతం, సుగుణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 23(నినాదం న్యూస్):
భూత్పూర్ మండల పరిధిలోని అమిస్తాపూర్‌కు చెందిన ఓ మహిళ విద్యుత్ షాక్‌తో మరణించింది. భూత్ పూర్ ఎస్ఐ చంద్ర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అమిస్తా పూర్‌కు చెందిన చెన్నమ్మ శుక్రవారం ఉదయం ఇంటి ఆవరణలోని బాత్రూమ్ డోర్ తెరుస్తుండగా అప్పటికే విద్యుత్ స్తంభం నుండి వచ్చే సర్వీస్ వైరు తెగిపడి బాత్రూమ్ పై కప్పుపై పడడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో భర్త వెంకట్ రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.

## శంభునిపల్లిలో పేకాట రాయుళ్ల అరెస్టు

- 16,310 నగదు స్వాధీనం చేసుకున్న జమ్మికుంట పోలీసులు
- పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటాం సిఐ వరగంటి రవి
- పలుమార్లు పట్టుబడ్డ మారని ప్రజాప్రతినిధులు



జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్)
జమ్మికుంట మండలంలోని శంభుని పల్లి గ్రామంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించగా ఎనిమిది మంది పేకాట రాయుళ్లు దొరికినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద 16,310 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. పేకాట ఆడుతు దొరికిన వారు శింతి రెడ్డి రమణారెడ్డి బొబ్బల సమ్మిరెడ్డి గజ్జి శ్రీనివాస్ బొల్లారం బాబురావు కుమ్మగొని రమేష్ రేణిగుంట్ల విజయ్ పడాల అరవింద్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి వీరిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేకాట ఆడడం చట్టరీత్యా నేరమని గతంలో పలుమార్లు పేకాట ఆడుతూ దొరికిన వారిపై కేసు నమోదు చేసిన వారిలో మార్పు రావడంలేదని ఆయన అన్నారు. ఇంకొకసారి ఇలాంటి ఘటన పునరావృతం అయితే వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

**పలుమార్లు దొరికిన మారని ప్రజాప్రతినిధులు**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి అరెస్టు చేసిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గతంలో ఇదే ప్రజాప్రతినిధులు పలుమార్లు పేకాట ఆడుతూ దొరికి నప్పటికీ వారు మారకుండా పేకాటే వృత్తిగా తమ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ప్రజలకు సేవ చేసే ప్రజాప్రతినిధులు పేకాట ఆడుతూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడ ఆశ్చర్యంగా ఉందని ఇలాంటివారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే ప్రజల భవిష్యత్తు ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రర్‌కు ఘన సన్మానం

సుల్తానాబాద్,ఆగస్ట్ 23 (నినాదం న్యూస్):
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహించి హుజురాబాద్ బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రర్ అశోక్‌కు మార్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సీఈఓ సంతోష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదోళ్ల పైసలపైనే కక్కుర్తా..?

- కమీషన్ ఉంటేనే అసలు కథ
- ఐకెపి నిత్యం చేతివాటమే
- నినాదం కథనాలపై తర్జన బర్జన

కారేపల్లి, ఆగస్టు 23 (నినాదం న్యూస్):
స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న పేదోళ్ల పైసల పైనే ఐకెపి సిబ్బంది కక్కుర్తి పడుతున్నట్లు భిన్న వాదనలు, సభ్యుల ఆవేదనలపై "నినాదం" వరుస కథనాలు ఇస్తున్న విషయం అందరికీ తెలుసు. కొంతమంది సీసీలు, వివోఏల ద్వారా కమీషన్ ఉంటేనే అసలు కథ ముందుకు నడుస్తుందని సభ్యుల ఆవేదన వ్యక్తం చేస్తున్న, అధికారుల్లో చలనం కలగడం లేదు.
చేతివాటం.. ఏందో ఈ మాయ రుణాలు పుచ్చుకునే సమయంలో సంఘ సభ్యులు వివోఏల ద్వారా సీసీలకు చేయి తడిపితేనే రుణాలు అందే పరిస్థితి వందశాతం ఉంది. పేద మహిళలే సభ్యులుగా ఉండే ఈ పథకంలో కమీషన్ల పేరుతో మాయాజాలం ప్రదేశిస్తున్నారు.

**పేదోళ్ల పైసలకు భరోసా ఎవరు ?**

కూలీ నాలి చేసుకొని సంఘాల లో సభ్యులుగా ఉండి ఒక పూట తిని మరో పూటకు తినక కాలం వెలదీస్తున్న వారికి కష్టాలు తప్పడం లేదు. రుణాల సమయంలో సభ్యుల నుండి వసూళ్ల పర్వంలో 40 శాతం మండల కేంద్రంలోనే ఉంటుందని సభ్యులే తెలపడం విశేషంగా తెలుస్తుంది. పేదోళ్ల పైసల పైనే ఇంతటి మాయాజాలం ఏంటని కారేపల్లి లో విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఆవేదనలు ఆగ్రహంతోనే..**

స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలు తీసుకునే సమయంలో వారి నుండి వసూళ్లు చేస్తున్న పర్వం పై ఆవేదన, ఆగ్రహం వెలదీస్తున్నామని నినాదం పత్రిక కు ఈ సందర్భంగా తెలిపారు. వీరి ఆవేదనను క్షేత్రస్థాయిలో పరిశీలించిన నినాదం వివరాలు బట్టబయలు చేసేందుకు వరుస కథనాలు రాస్తుంది. ఈ కథనాలపై కొంతమంది సీసీలు తర్జన భర్జన లతో వరుస కథనాలపై చర్చోప చర్చలు సాగిస్తున్నారు.

**సమావేశం ఏమైనట్లు ?**

నినాదం పత్రికలో ఐకెపి కార్యాలయం పై వస్తున్న కథనాలతో ఐకెపి జిల్లా అధికారులు కారేపల్లి లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసుకునే విధంగా సమయం కేటాయించారు. చివరకు ఏమైందో కానీ సీసీలు, వివోఏ లతో నిర్వహించాల్సిన సమావేశం వాయిదా వేశారు.

**తెలియకుండా విచారిస్తేనే సరి**

సీసీలు, వివోఏలు రుణాలు ఇప్పించే సమయంలో చేతివాటంపై జిల్లా అధికార యంత్రాంగం గ్రామాల్లో సీసీలు, వివోఏలకు తెలియకుండా వచ్చి విచారిస్తే ఎన్నో నిజాలు వెలుగులోకి వస్తాయి. ఇప్పటికే వారికి డబ్బులు ఇచ్చిన వారితో మంతనాలు సాగిస్తున్నట్లు వినికిడి.

**విచారణ చేపడతాం : ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు**



ఈ విషయం మీద ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మండలంలో కొంతమంది సీసీల పర్యవేక్షణ లేకపోవడంతో వివోఏ లు సక్రమంగా పనిచేయడం లేదు. నినాదం పత్రికల్లో వచ్చిన వార్తలపై కూడ సమావేశాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపడతాం. అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో తేలితే మాత్రం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, విధుల్లో నుండి తొలగించే విధంగా అధికారులకు నివేదిక ఇస్తాం.

# కన్న ప్రేమను మరచిన కొడుకులు

- వనపర్తి ఆర్డీవోకు ఫిర్యాదు

వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్ట 23 (నినాదం న్యూస్)
కన్న కొడుకులే కాలయములుగా మానవత్వాన్ని మంటగలిపి తండ్రిని ఆలన పాలన చూడకుండా అనాథనుగా చేసిన ఘటన వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన కొత్త కాపు రామ్ రెడ్డి వయస్సు 70 సంవత్సరాలు. తన ముగ్గురు కొడుకులు ఆలన పాలన చూడకుండా తన పోషణను సంరక్షణను విస్మరించి కాదంటున్నారని బాధితుడు శుక్రవారం వనపర్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తన భార్య అనసూయమ్మ ఇద్దరు కలిసి ఆర్డీవోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ నేటికి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటికి తల్లిదండ్రులను పోషించకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సొంత కొడుకులు రక్త సంబంధానికి పేగు బంధానికి శత్రువులుగా మారుతున్నారని చెప్పడానికి ఈ సంఘటన దిక్కు తోచని స్థితిలో తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దమందడి మండల కేంద్రం కొత్త కాపు రాంరెడ్డి భార్య కొత్త కాపు అనసూయమ్మకు ముగ్గురు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. కానీ వారి వృద్ధాప్యములో చూసుకోవాల్సిన కుమారులు పట్టించుకోకపోవటం లేదని శుక్రవారం నాడు వనపర్తి ఆర్డిఓ కార్యాలయం నందు న్యాయం జరపాలని ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. రాంరెడ్డి స్వయం కృషితో 17 ఎకరాల 17 గుంటల భూమిని తన కష్టార్జితంతో కొనుగోలు చేసిన వాటిని ముగ్గురి కొడుకులకు ప్రతి ఒక్కరికి 3.18 చొప్పున బాగా పరిష్కారాలు చేసి ఇవ్వటం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవలసిన కుమారులు ఎవరి పనులు వారు చేసుకుంటూ గత 6 సంవత్సరాల నుండి మా బాగోగులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. 2019-20 సంవత్సరంలో దేశంలో కరోనాతో బాధపడుతున్న సమయంలో కూడ మా దగ్గరికి రాలేదని అన్నారు. అప్పటినుంచి తమ మనసును బాధించిందని వారు కన్నీళ్లు పెట్టారు కన్న కొడుకులే పలకరింపు కూడ కరువయ్యారని ఆవేదన వెలబుచ్చారు. భర్త రాం రెడ్డికి ఈ మధ్య కాలంలో పక్షవాతం తో మంచాన పడ్డవారికి సేవలు చేయటానికి ఇబ్బంది కలుగుతుందని తన కొడుకులకు సమాచారం ఇచ్చిన వచ్చి చూడలేదని కనీసం



పలకరించకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వెళ్ళబుచ్చారు. తన కూతురు గత 3 నెలల నుండి సేవలందించటాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వారికి ఎలాంటి ఆదాయం లేకపోవడంతో వారు నివసిస్తున్న ఇంటి స్థలాన్ని అమ్మటానికి వెళితే కుమారులు భార్యలు అయినా ఇంటి కోడలు అడ్డుపడుతున్నట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి ఇంటి అవసరాల కోసం తర్వాత వారి నివాసగృహానికి మరమ్మతులు చేసుకొనటానికి డబ్బులు అవసరం ఉండి ఇతరులతో అప్పులు చేసినందుకు అప్పులు తీర్చడానికి ఇంటి స్థలాన్ని అమ్మటానికి వెళ్తే కొడుకులు వారి కుటుంబ సభ్యులు బెదిరింపులకు దిగుతున్నారని తల్లి తండ్రి ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. తల్లిదండ్రులు చిన్ననాటి నుండి పెంచి పెద్ద చేసి పెండ్లి చేసి వారి కుటుంబాల బాగోగులు చూసిన కన్న తల్లిదండ్రులని కసాయితనంతో చూడటాన్ని చుట్టుపక్కల ప్రజలు అసహ్యించుకుంటున్న కుమారులు మాత్రం నసే మీరా సంఘటన చరిత్రలో మారుపేరుగా పెద్దమందడి ఉంటుందని అన్నారు, ఇట్టి విషయంపై వనపర్తి ఆర్డీవో స్పందిస్తూ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆర్డిఓ హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారులు రామ్ రెడ్డి, ఆయన సతీమణి అనసూయమ్మ తెలిపారు.